# విశాలాంధ్ర
## గోదావరి జిల్లా
## ఏలూరు, పశ్చిమగోదావరి

## పలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు అమానుషం

### వామపక్షాల కొవ్వొత్తుల ర్యాలీ

**విశాలాంధ్ర-ఏలూరు:** అమెరికా సామ్రాజ్య వాద దేశ మద్దతుతో ఇజ్రాయిల్ దేశం పాలస్తీనా పై సాగిస్తున్న యుద్దోన్మాదాన్ని నిరసిస్తూ ఏలూరులో సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పవర్ పేట రైల్వే స్టేషన్ నుండి ఆర్ ఆర్ పేట పార్కు వరకు సాగింది. ఈ సందర్భంగా ఆర్ ఆర్ పేట పార్కు వద్ద జరిగిన సభకు సీపీఎం ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్, సీపీఐ నగర కార్యదర్శి యు. హేమ శంకర్ అధ్యక్షత వహించగా, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డేగా ప్రభాకర్, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ,సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ రవి, న్యూడెమొక్రసీ నగర కార్యదర్శి బద్దా వెంకట్రావు మాట్లాడారు. 3 నెలల నుండి ఇజ్రాయిల్ పాలస్తీనా, గాజా పై బాంబుల వర్షం కురిపిస్తున్నద న్నారు. అమెరికా వత్తాసుతో ఇజ్రాయిల్ ఈ దాడులకు తెగబడుతోందన్నారు. ఇజ్రాయిల్ ఆసుపత్రులు, చిన్న పిల్లలు మీద దాడి చేయడం సిగ్గు చేటన్నారు. ఈ దాడుల్లో వేలాది మంది చనిపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రపంచ శాంతిని కోరుకునే ప్రతి ఒక్కరూ ఇజ్రాయిల్ దాడులను ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్, నాయకులు కడుపు కన్నయ్య,సిపిఐ సభ్యులు ఎంఏ హకీమ్, సాయన బాలు, నాగం అచ్యుత్, అజీజ్, అడ్డగర్ల లక్ష్మీ ఇందిర, గొర్లి స్వాతి, ఉప్పులూరి లక్ష్మి, కొల్లూరి సుధారాణి, ఉప్పులూరి రవి, ఎంఏ కతిజ,సీపీఎం జిల్లా నాయకులు కె. శ్రీనివాస్, పి.ఆదిశేషు, నగర నాయకులు వి. సాయి బాబా, బి. జగన్నాథ రావు, సిపిఐ (ఎం ఎల్) నాయకులు యర్రా శ్రీనివాసరావు, కాకి నాని, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## మల్లుల సత్యనారాయణ మృతి ఉద్యమాలకు తీరనిలోటు

### సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

**విశాలాంధ్ర -భీమవరం:** మల్లుల సత్యనారాయణ మృతి ఉద్యమాలకు తీరనిలోటని, ఆయన ఆశయ సాధనకు పార్టీ శ్రేణులు ముందుకు సాగాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమా రావు అన్నారు. ఇటీవల మృతి చెందిన సీనియర్ సిపిఐ నాయకులు మల్లుల సత్యనారాయణ కుటుంబ సభ్యులను వేంద్రలో శనివారం కోనాల పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కోనాల మాట్లాడుతూ వేంద్ర డెల్టా పేపర్ మిల్స్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ మాజీ ఉపాధ్యక్షునిగా, ఏఐటీయూసీ నాయకునిగా మల్లుల సత్యనారాయణ కార్మిక వర్గానికి సేవలందించారని కొనియాడారు.కార్మిక హక్కుల సాధనకు జరిగిన అనేక పోరాటాల్లో తనవంతు కృషి నిర్వహించేవారని, యూనియన్ పట్ల అంకితభావంతో ఉంటూ యూనియన్ బలోపేతానికి ఎనలేని కృషి చేశారని కోనాల గుర్తుచేశారు. సీపీఐ నిర్వహించే ప్రజాపోరాటాలకు బాసటగా నిలిచి వేంద్రలో సీపీఐ తొలితరం నేతలు అమరజీవి దేవరకొండ సుబ్బారావు,మామిడిశెట్టి అప్పారావుల స్మారక స్థూపాల నిర్మాణంలో తనవంతు సహకారం అందించారని కొనియాడారు. మల్లుల సత్యనారాయణ పెద్ద కుమారుడు మల్లుల శ్రీనివాస్ భీమవరం పట్టణంలో న్యాయవాది. సీపీఐ జిల్లా సమితి సభ్యునిగా వుంటూ పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పనిచేస్తున్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతా రామ ప్రసాద్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మల్లుల శ్రీనివాసరావు, ఎం.రమేష్ నరసింహమూర్తి, న్యాయవాది మల్లుల అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణహితంగా దీపావళి జరుపుకోవాలి

### జిల్లా కలెక్టర్ వె. ప్రసన్నవెంకటేష్

**విశాలాంధ్ర-ఏలూరు:** దీపావళి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం,దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయాలకు ప్రతీకగా జరుపుకొనే దీపావళి పండుగ ప్రజలందరి జీవితాల్లో ఆనంద ప్రగతికాంతులు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. పర్యావరణహితంగా దీపావళి పండుగను జరుపుకోవాలని సూచించారు. దివ్వెల వెలుగులలో ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో విరజిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

## ఓటింగ్ యంత్రాల మొదటి దశ పరిశీలన పూర్తి

**విశాలాంధ్ర-ఏలూరు:** జిల్లాలో ఓటింగ్ యంత్రాల మొదటి దశ తనిఖీలను ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. జిల్లాలో అక్టోబరు 16న మొదలైన ఈవిఎంల ఫస్ట్ లెవల్ చెకింగ్ శుక్రవారంతో పూర్తయిందన్నారు. ఏలూరు జిల్లాకు నూతనంగా కేటాయించబడిన బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివిప్యాట్‌ల మొదటిస్థాయి తనిఖీ బెంగుళూరుకు చెందిన భారత్ ఎలక్ట్రానిక్ ఇంజనీర్లు తనిఖీ చేశారు. జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో అక్టోబరు 16వతేదీన ప్రారంభించబడి ఈనెల 10వతేదీన మాక్ పోల్ నిర్వహించడం ద్వారా మొదటిస్థాయి తనిఖీ కార్యక్రమం ముగిసిందన్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న 5545 బ్యాలెట్ యూనిట్లు తనిఖీ చేయగా 5494 పనిచేస్తున్నాయన్నారు. 4421 కంట్రోల్ యూనిట్లను తనిఖీ చేయగా 4406 పనిచేస్తున్నట్లు గుర్తించారన్నారు. 5297 వివిప్యాట్ లు తనిఖీ చేయగా 5254 పనిచేస్తున్నట్లు గుర్తించారన్నారు. మొదటిస్థాయి తనిఖీల అనంతరం 51 బియు, 15 సియు, 43 వివిప్యాట్లు పనిచేయని యంత్రాలను తిరిగి బెంగుళూరుకు పంపడం జరుగుతుందన్నారు. మొదటిస్థాయి తనిఖీ కార్యక్రమానికి డిఆర్డిఏ పిడి డాక్టర్ ఆర్. విజయరాజు పర్యవేక్షకులుగా వ్యవహరించారు.

## 22 నాటికి ప్రభుత్వ భవనాల నిర్మాణం పూర్తి చేయాలి

**విశాలాంధ్ర - కొయ్యలగూడెం :** కొయ్యల గూడెం మండలంలో నిర్మాణం మధ్యలో నిలిచిపోయిన సచివాలయల భవనాలు, హెల్త్ క్లినిక్ లు,రైతు భరోసా కేంద్రాల భవనాల నిర్మాణాలను పూర్తిచేసి ఈనెల 22 వ తేదీ నాటికి భవనాలను అప్పగించాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు, జంగారెడ్డి గూడెం డివిజనల్ రెవెన్యూ అధికారి కె.అద్దయ్య ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి.నాగమణి, ఆర్ఐ మణిదివ్య, పరింపూడి గ్రామపంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, వీఆర్వో రామ్మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

**విశాలాంధ్ర - లింగపాలెం :** పాచ్చానగరంలో పిడుగుపడి మృతి చెందిన సొంగ మనీషా, సొంగా దేవమాత కుటుంబాలకు ట్రస్టు సంస్థ వారు రూ. 1500 నగదు, 25 కిలోల చొప్పున బియ్యాన్ని అందించారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ డిక్ల అంజిలో, రాయంకుల చక్రధరరావు, కుర్రా సుబ్బారావు, మార్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలుకాదు... రైతు ప్రయోజనాలు చూడండి

### -ఎకరాకు రూ.50వేల నష్టపరిహారం ఇవ్వండి
### -సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు వనజ

**విశాలాంధ్ర - చాట్రాయి :** రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా రైతాంగ ప్రయోజ నాలను చూడాలని,రాష్ట్ర పరిస్థితులను ఆలోచించాలని సీపీఐ జాతీయ సభ్యురాలు, ఏలూరు జిల్లా ఇన్‌చార్జి అక్కినేని వనజ అన్నారు. శనివారం చాట్రాయి మండలంలోని నరసింహారావు పాలెం, చనుబండ తదితర ప్రాంతాలలో వర్షాభావ పరిస్థితుల వలన ఎండిపోయిన పంట పొలాలను సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకుల బృందం పరిశీలించింది. పొలాలలో క్షేత్రస్థాయి పరిశీలన చేస్తూ స్థానిక రైతుల దీనగాధను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కినేని వనజ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగం కరువు పరిస్థితులతో అల్లాడిపోతుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్టయినా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.400 మండలాలలో రైతాంగం కరువు కాటకాలతో అల్లాడుతున్నారని సీపీఐ పర్యటనలో తేటతెల్లమయ్యిందని విమర్శించారు. ప్రభుత్వం 110, 120 మండలాలు మాత్రమే కరువు మండలాలని ప్రకటిస్తున్నదని, క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. చాట్రాయి మండలంలో ప్రభుత్వ లెక్కలలో 11500 ఎకరాలు వరి సాగు చేసుకున్నట్లు చెబుతున్నాయని ప్రధానంగా చనుబండ రెవెన్యూ గ్రామంలో 90శాతం పైగా నీటి ఎద్దడి వలన వరి పొట్ట దశలోనూ, కంకులు తయారు అవుతున్న దశలోను తీవ్రమైన వర్షాభావ పరిస్థితుల వలన పూర్తిస్థాయిలో ఎండిపోతే పశువులను మేపుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి పి. జమలయ్య మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యం ఒక భాగమైతే ప్రభుత్వం చేతగానితనం స్పష్టంగా కనబడు తుందన్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించా లన్నారు. సర్వే నెంబర్ ఆధారంగా లెక్కలు వేయాలన్నారు. వరికి ఎకరాకి రూ. 50వేలు, వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.1 లక్ష, ఉద్యానవన పంటలకు ఎకరాకు రూ.75 వేలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఉపేందర్ సింగ్ హొడా కమిటీ సిఫార్సుల అమలు చేయాల న్నారు. సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రభుత్వం క్షేత్ర స్థాయిలోకి వెళ్లి వాస్తవాలను పరిశీలించకుండా కాకి లెక్కలు చెబుతున్నదని ధ్వజమెత్తారు. చింతల పూడి, చాట్రాయి మండలాలను క్షేత్రస్థాయి పరిశీలన చేశామని అనేక నియోజక వర్గాల్లోని మండలాలు కరువుతో అల్లాడుతున్నా యన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వలన ఏర్పడిన కరువు సమస్య రైతులతో పాటు కూలీలను కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తున్నదన్నారు. రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుసంఘం ఏలూరు జిల్లా కన్వీనర్ రాయంకుల లక్ష్మణరావు మాట్లాడుతూ మెట్టప్రాంతంలో చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయకపోవడం వలనే పంటలు ఎండిపోయాయని అన్నారు.

కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొంత కృష్ణ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయకపోవడం వలన నీరు పెద్ద ఎత్తున సముద్రంలో కలిసి పోయిందన్నారు. పూర్తి చేసి ఉంటే ఈ రోజు ఈ దౌర్భాగ్యమైన పరిస్థితి ఏర్పడి ఉండేది కాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల గురవయ్య, బత్తుల వెంకటేశ్వరరావు, విస్సన్నపేట మండల కార్యదర్శి ఎం. త్యాగరాజు, తల్లాడభాస్కరరావు, నెక్కలపు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామాలయాన్ని పరిరక్షించాలి

**విశాలాంధ్ర-ఏలూరు:** తర తరాల చరిత్ర కలిగిన మాలల శ్రీరామాలయాన్ని పరిరక్షించాలని వంశ పారంపర్య ట్రస్ట్ బందిలి భీమరాజు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం స్థానిక పాతబస్టాండ్ ప్రవేశద్వారం కుడిచేతి ప్రక్కన గల శ్రీరామాలయాన్ని పరిరక్షించి వంశపారంపర్య ట్రస్టీ బందిలి భీమరాజు ఆధ్వర్యంలో రామాలయం నిర్వహించుకునేలా చేయాలని కోరుతూ దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బస్టాండ్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాను ఉద్దేశించి వంశపారంపర్య ట్రస్టీ భీమరాజు మాట్లాడుతూ అనేక తరాల నుండి తమ కుటుంబ సభ్యులు రామాలయాన్ని దూపదీప నైవేద్యాలు సమర్పిస్తూ పూజాది కార్యక్రమాలు నిర్వహించేవారన్నారు. కొంతమంది ఎస్ సి మాల కులానికి చెందిన తనను అక్కడ ఉండనివ్వకుండా చేయాలనే దురుద్దేశ్యంతో రామాలయాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తు న్నారని విమర్శించారు. దళిత నేత రమేష్ బాబు మాట్లాడుతూ ప్రస్తుతం పాతబస్టాండ్ వద్ద ఉన్న స్థలములో 1911 వరకు పాతబస్టాండ్ ఉన్న ప్రదేశంలో చింతాలగూడెం అనే మాలపల్లి ఉండేదని ఆనాటి మాలలు రామాలయాన్ని నిర్మించుకుని నిత్యపూజ కార్యక్రమాలు నిర్వహించే వారన్నారు. 2011లో మునిసిపాలిటీ వారికి ఆ స్థలం అవసరమై చింతాలగూడెం అనే మాలపల్లిని అక్కడి నుండి ప్రస్తుతం వెన్నపల్లివారి పేట ఉన్న ప్రాంతానికి తరలించారని ఆనాటినుండి ఆ రామాలయాన్ని యథాతథంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. ఆ రామాలయాన్ని పరిరక్షిస్తూ పూజాది కార్యక్రమాలు వంశపారంపర్యంగా బందిలి కన్నయ్య కుటుంబ సభ్యులే నిర్వహిస్తున్నారని తెలిపారు. భజరంగదళ్, విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ సంస్థలతో సంబంధం లేని కొంతమంది పోకిరిరాయుళ్ళు ఈ ఆలయాన్ని దురాక్రమణ చేయాలని చేస్తూ ఏలూరు తహశీల్దారుని, మునిసిపల్ కమిషనర్‌ను తప్పుదారి పట్టించి కొంత మంది పోకిరి రాయుళ్లు ఆలయ తాళాలు స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. హిందూ ధార్మిక సంస్థల పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న ముఠా కబంధహస్తాల నుండి రామాలయాన్ని విడిపించి వంశపారంపర్య ట్రస్టీ అయిన భీమరాజు సంరక్షణలో రామాలయ నిర్వహణ జరిగేలా రక్షణ కలుగజేయాలని డిమాండ్ చేశారు. కాపుదాసి రవి, దాసరి అంజనేయులు, అలగా రవి, నూక పొయ్యి కార్తీక్ మాట్లాడుతూ భీమరాజు ఆధ్వర్యంలో దేవాలయాన్ని నడిచేలా తగు చర్యలు తీసుకోవాలని లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో భూపతి అప్పారావు, జాలా బాలాజీ, బత్తుల అశోక్, రాగాల సురేష్, లంకపల్లి వాసు, కర్నికోటి దిలీప్,జయకర్,తోట రాజు, మేతర అజయ్ బాబు,చింతా దుర్గా రెడ్డి,చింతా తిరుమల రావు, మాజీ ఎంపీపీ మాణిక్యాలరావు, తదితరులు పాల్గొన్నారు.

## స్వార్థ ప్రయోజనాలే ఎమ్మెల్యే నాని ధ్యేయం

**విశాలాంధ్ర-ఏలూరు:** తన స్వార్థం తప్ప ప్రజలకు మంచి చేసే అలవాటు లేని ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని మరో సారి ఎన్నికల ముందు తన విన్యాసాలు చూపుతున్నారని, ఆయన మాయ మాటలు నమ్మే పరిస్థితిలో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలు లేరని ఏలూరు టిడిపి ఇన్‌చార్జి బడేటి చంటి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏలూరు పవర్ పేటలోని టిడిపి కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తన అవసరానికి ప్రజలను వాడుకోవడం, వారు కష్టాల్లో ఉన్నప్పుడు పట్టించుకోకపోవడం ఎమ్మెల్యే ఆళ్ల నానికి అలవాటుగా మారిందని విమర్శించారు. గతంలో ఏలూరు జూట్ మిల్ మూతపడిన సమయంలో నాకెందుకులే అని వ్యవహరించిన ఆయన ఇప్పుడు కొత్తూరు జూట్ మిల్ యాజమాన్యం కార్మికులకు దీపావళి పండుగ బోనస్ ఇవ్వకుండా మాయ చేస్తే నోరు మెదపకపోవడం ఎమ్మెల్యే నైజం తెలియజేస్తుందని పేర్కొన్నారు. ఇటువంటి ప్రజానాయకుడు ఉండడం వల్లే యాజమాన్యాలు కూడా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దోచుకోవడం, దాచుకోవడం లో సిద్ధహస్తులైన వైసీపీ నాయకుల జాబితాలో ఎమ్మెల్యే ఆళ్ల నాని కూడా చేరిపోయారని ఆయన ఎద్దేవా చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ దీపావళి కానుకగా జగన్మోహన్ రెడ్డి ఇళ్ల స్థలాలు అందించనున్నారని అర్భాటంగా చేసిన ప్రకటన నీటి మీద రాతలుగా మారిందని బడేటి చంటి ఎద్దేవా చేశారు. తాజాగా ఇళ్ల స్థలాల మంజూరుకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం 10 శాతం జర్నలిస్టులకు కూడా న్యాయం జరగదన్న విషయం స్పష్టమైందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షులు పెద్ది బోయిన శివప్రసాద్, క్లస్టర్ ఇన్‌చార్జిలు, డివిజన్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.


**CHANGE OF NAME**

I, **THANDA JYOTHI W/o. Thanda Suribabu,** resident of D. No. 2-32, Harijana peta, Sivadevuni chikkala village, Palakollu mandal, West godavari Dist., I have changed my name from **PALEPU VARA LAKSHMI** (Old name) To **THANDA JYOTHI** (New name) Henceforth i am being called as **THANDA JYOTHI** (New name) for all practical purposes.


## డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా రత్న కుమార్, మురళి

**విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం:** దళిత హక్కుల పోరాట సమితి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా కంకట రత్నకుమార్, ఉండ్రాజవరపు మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా విస్తృత స్థాయి సదస్సు తాడేపల్లిగూడెం కపర్థి భవన్లో నిర్వహించారు. ఈ సమావేశంలో పశ్చిమగోదావరి డి హెచ్ పి ఎస్ నూతన కమిటీ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు జీవి ప్రభాకర్, కరవది సుబ్బారావు పర్యవేక్షణలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు గా కె లక్ష్మణ్ రావు, డీ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షునిగా కంకట రత్నకుమార్ , కార్యదర్శిగా ఉండ్రాజవరపు మురళి, కమిటీ సభ్యులుగా పీతల రవి, బద్ద రమేష్, దేపల్లి సుబ్బారావు,అంబటి సుభాష్ మండలి సత్యనారాయణ, చింతాడ ఫ్రాన్సిస్, జాలపర్తి వెంకట్రావు, తలపాక రాముదు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులపై చేస్తున్న దుర్మార్గ చర్యలను ఆపివేయాలని, దళితులపై జరుగుతున్న దాడులను ఖండించాలని డిమాండ్ చేశారు. దళితులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేస్తూ ఆ నిధుల ద్వారా దళితులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.ప్రత్యేకంగా స్మశానవాటికలకు స్థలాలు కేటాయించాలని, జస్టిస్ పున్నయ్య సిఫార్సులను అమలు చేయాలని, కోనేరు రంగారావు సిఫార్సులు మేరకు దళితులకు మూడెకరాలు భూములు పంచాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రముఖ కళాకారుడు చుక్కానశ్రీ మృతి

**విశాలాంధ్ర -భీమవరం:** పట్టణానికి చెందిన కళాకారుడు చుక్కనశ్రీ శనివారం తెల్లవారుజామున ఇంటి వద్ద అనారోగ్యంతో మృతి చెందారు. వీరికి ముగ్గురు కుమారులు. చుక్కనశ్రీ అనేక పౌరాణిక సాంఘిక చారిత్రాత్మక నాటకాలు, నాటికలు ప్రదర్శించి ఎన్నో అవార్డులు పొందారు. ముఖ్యంగా వీరు చిన్ననాటి నుండి చాణిక్య ఏకపాత్ర ద్వారా రాష్ట్రమంతా సుపరిచితులు. రాష్ట్రంలో ఎక్కడ ఏకపాత్రలు పోటీలు జరిగినా ప్రత్యేక ప్రదర్శనలు ఇచ్చినా ఆ పాత్రను ఆయనే పోషించాలనీ పేరు ప్రఖ్యాతలు, వందలాది అవార్డులు గెలుపొందారు. ఎక్కడకు పోటీలకు వెళ్లిన బహుమతి లేకుండా తిరిగి వచ్చిన రోజు లేదు. ఈయన గొప్ప కవి, రచయిత కూడా. ఎన్నో కవితలు వ్యాసాలు కథలు వ్రాశారు. ఎన్నో నాటిక సమాజాలు వివిధ సంస్థలతో సన్మానాలు సత్కారాలు పొందారు. చుక్కనశ్రీ గురజాడ కళానికేతన్, కళారంజిని వంటి కళా సంస్థలకు నేటికీ అధ్యక్షులుగా గౌరవాధ్యక్షులుగా పదవి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన వామపక్ష భావజాలంతో పట్టణంలోని ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు సహకారంగా ఉండేవారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలికి ఆయన చేదోడు వాదోడుగా ఉంటూ ఎన్నో సలహాలు ఇస్తూ అభివృద్ధి పట్ల నిర్మాణం పట్ల ఎనలేని ఆదరణ ఉండేది. చుక్కనశ్రీ మృతి చెందిన వార్త తెలిసిన వెంటనే పట్టణానికిచెందిన ఎంతోమంది కళాకారులు కవులు, రచయితలు, మిత్రులు ఆయన నివాసానికి చేరుకుని నివాళులర్పించారు. చుక్కనశ్రీ మృతి పట్ల అల్లూరి సీతారామరాజు సంగీత నాటక కళాపరిషత్ అధ్యక్షులు బొమ్మిడి నారాయణరావు, ఆరేటి ప్రకాష్, రాయప్రోలు భగవాన్, రాయప్రోలు శ్రీనివాస్ మూర్తి, కళారంజిని అధ్యక్షులు శ్రీనివాస్, ఫోకస్ అధ్యక్షులు గొన్నాబత్తుల మల్లేశ్వరరావు, మావుళ్ళమ్మ సూర్యోదయ నాట్యమండలి అధ్యక్షులు పులగం శివ నాగ నరసింహారావు, ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలిప్రధాన కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్, గురజాడ కళానికేతన్ అధ్యక్షులు మామిడిపల్లి సత్యనారాయణ, పులఖండం నాగేశ్వరరావు, ఉగాది ,చాంద్ బాషా, కాటి వెంకటరత్నం. చప్పిడి శ్రీనివాస్. కోర్టు శ్రీను, బొండాడ లక్ష్మి, వేల్పుల నాగేశ్వరరావు, అరటి కట్ల నాగేశ్వరరావు, పట్టణ కళాకారుల సంఘం అధ్యక్షుడు చెరుకువాడ రంగసాయి, పట్టణానికి చెందిన అనేకమంది కళాకారులు కళాభిమానులు కవులు రచయితలు పలు రాజకీయ పార్టీలు వారు సుక్కన శ్రీ మృతి పట్ల సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి సంతాపం**

చుక్కశ్రీ మృతివార్త తెలిసిన వెంటనే ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్ ,చాంద్ బాషా తదితరులు చుక్కనశ్రీ నివాసానికి వెళ్లి చుక్కనశ్రీ భౌతికకాయానికి నివాళులర్పించారు. పశ్చిమగోదావరి జిల్లా ప్రజా నాట్యమండలి తరపునశ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## 14న ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా మహాసభ జయప్రదం చేయండి

**విశాలాంధ్ర - బుట్టాయిగూడెం:** ఈనెల 14వ తేదీన జంగారెడ్డిగూడెంలోని చిత్తూరి గణేశ్వరరావు టౌన్ హాల్లో జరిగే ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) ఏలూరు జిల్లా మహాసభ విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య బుట్టాయిగూడెం మండల అధ్యక్ష, కార్యదర్శులు కొమరం గౌతమి, గుండి నాగరత్నం శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.ఈ మహాసభకు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి పి. దుర్గా భవాని హాజరవుతారని తెలిపారు. ఈ సభకు మహిళలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం

### జిల్లా రెవిన్యూ అధికారి కృష్ణవేణి

**విశాలాంధ్ర-భీమవరం:** దేశంలో విద్యా రంగం అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా రెవిన్యూ అధికారి కె కృష్ణవేణి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టరేటు స్పందన సమావేశ మందిరంలో భారతదేశ తొలి విద్యా శాఖ మంత్రి, స్వాతంత్ర సమరయోధులు, భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136 జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా రెవిన్యూ అధికారి అంజలి ఘటించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ మౌలానా అజాద్ సేవలు నిరుపమానమని తెలిపారు. స్వాతంత్ర సంగ్రామంలో జాతి కోసం విశేషంగా కృషి చేశారన్నారు. భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని ఆమె వివరించారు. వీరు స్వరాజ్య పోరాటంలో చాలా సార్లు జైలుకు వెళ్ళారని, హిందు - ముస్లింల ఐక్యత కొరకు చాలా పాటుపడిన గొప్ప మహనీయుడని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా .డి.మహేశ్వర రావు, ఉభయ గోదావరి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఏవో యం శ్రీనివాస రావు, సూపరింటెండెంటు హెచ్ వి శేషు మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## కోత సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

**విశాలాంధ్ర-మండవల్లి :** ఖరీఫ్ వరి కోతల దశలో రైతాంగం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి షేక్ జరీనా అన్నారు. మండలంలో సార్వా వరి కోతలు ఆరంభం అయిన తరుణంలో కోత దశలో రైతాంగం నష్టపోకుండా తీసుకోవాల్సిన మెళకువలను ఏవో జరీనా వివరించారు. మండలంలో సుమారు నాలుగు వేల ఎకరాల్లో రైతాంగం వరి సాగుచేస్తున్నారని అయ్యవారిరుద్రవరం,సెరికెగూడెం, కానుకొల్లు గ్రామాల్లో కోతలు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. పైరు పూర్తిగా తయారైన తరువాతనే కోతలు కోయాలని యంత్రాలతో కోత కోసిన తరువాత ధాన్యాన్ని మెరక ప్రదేశంలో ఆరబెట్టుకోవా లన్నారు. వాతావరణం అనుకూలంగా ఉన్న సమయాల్లోనే కోతలు కోయాలని మండలంలో నాలుగు ధాన్యం కొనుగోలు కేంద్రాలు పనిచేయనున్నాయన్నారు. ధాన్యం అమ్మకాల్లో రైతులకు అండగా వీఎఏలు ఆర్బికెలలో అందుబాటులో ఉంటారని కొనుగోలు కేంద్రాలను రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని జరీనా వివరించారు.

## శిథిలావస్థలో శ్మశానం షెడ్డు

**విశాలాంధ్ర- ఉంగుటూరు:** ఉంగుటూరులో హిందూ స్మశాన వాటికలో దహన కార్యక్రమాలకు ఏర్పాటు చేసిన రేకుల షెడ్డు పాడైపోయింది. మృత దేహాన్ని దహనం చేసేటప్పుడు వర్షం పడితే చాలా ఇబ్బందిగా ఉంటుందని పలువురు అంటున్నారు. గ్రామపంచాయతీ వారు ప్రత్యేక శ్రద్ధ చూపి పాడైపోయిన రేకు షెడ్డును బాగు చేయాలని కోరుతున్నారు.

## దీపావళికి భద్రతా ప్రమాణాలు పాటించండి

**విశాలాంధ్ర -ముసునూరు:** దీపావళి పండుగ పురస్కరించుకుని భద్రత ప్రమాణాలు దృష్టిలో ఉంచుకుని పండుగను కుటుంబ సభ్యలతో ఆనందంగా గడపాలని నూజివీడు సిఐ బాల సురేష్, ఎస్ఐ యం.కుటుంబరావు పేర్కొన్నారు. శనివారం మండలకేంద్రమైన ముసునూరు పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ దీపావళి పర్వదినాన టపాసులు కాల్చేటప్పుడు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండలంలో టపాసులు ఎక్కడైనా అక్రమంగా విక్రయిస్తున్నా,నిల్వ ఉంచినా దయల్ 100కి ,లేదా ముసునూరు పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ఇసుక, నీరు తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పని సరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. చిన్న పిల్లలను అమ్మకాల షాపుల్లో పెట్టుకోరాదని, పైన తెలిపిన నియమాలను పాటిస్తూ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవా లన్నారు.

## నిబంధనలు లేకుండా స్థలాలు ఇవ్వండి

**విశాలాంధ్ర - వేలేరుపాడు :** నిబంధనలు లేకుండా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి బాడిస రాము శనివారం ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సమాజ శ్రేయస్సు కొరకు ఎటువంటి జీతభత్యాలు లేకుండా మారుమూల ప్రాంతాలలో సైతం విలేకరులు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. వారికి ఇళ్ల స్థలాలు ఇస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడం హర్షణీయమన్నారు. అందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. వారి సేవను గుర్తించి ప్రభుత్వం అండగా ఉండాలన్నారు.అక్రిడేషన్ తో సంబంధం లేకుండా అనేక ఏళ్లుగా సేవ చేస్తున్న ప్రతి జర్నలిస్టుకు స్థలం కేటాయించాలని కోరారు.

## కేంద్ర పథకాలకు రాష్ట్రాల పేర్లు తొలగించాలి

**విశాలాంధ్ర - లింగపాలెం :** కేంద్రం ప్రవేశపెట్టే పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం తమ సొంత పథకాలుగా పేర్లు పెట్టుకుంటోందని, దీనిపై తగు చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు ఆర్.ఎస్.ఎస్.చక్రధరరావు డిమాండ్ చేశారు. ధర్మాజీగూడెంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్రమోదీ ప్రధానిగా ఉన్న ఏ పథకానికి ఈయన పేర్లు పెట్టుకోలేదని కేంద్రం పెట్టే పథకాలకు కోట్ల రూపాయలు ఇస్తుంటే ఇవి రాష్ట్రాలు ఇచ్చినట్టుగా పేర్లు పెట్టుకోవటం విడ్డూరంగా ఉందన్నారు. ఈ పద్ధతి మారాలని, దీనికి సంబంధించి చర్యలు తీసుకోవాలని ప్రధాన మంత్రిని కోరుతూ లేఖలు రాస్తున్నట్టు వివరించారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు కుర్రా సుబ్బారావు, కొఠారి శివ, టి.రాధాకృష్ణ, బి.సత్యనారాయణ, కె.పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సినీ నటుడు చంద్రమోహన్ మృతికి సంతాపం

**విశాలాంధ్ర -భీమవరం:** ప్రముఖ సినీ నటుడు చంద్రబాబు మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పశ్చిమగోదావరి జిల్లా సమితి ప్రగాఢ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్ మాట్లాడుతూ సినీ నటుడు చంద్రమోహన్ తేనెమనసులు సినిమా నుండి నేటి వరకు సుమారు 200 సినిమాల్లో నటించిన గొప్ప నటుడు అన్నారు. చంద్రమోహన్ అనేక సాంఘిక పౌరాణిక జానపద చిత్రాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించారని పదహారేళ్ళ వయసు, సిరిసిరిమువ్వ చిత్రాల నుంచి మంచి పేరు వచ్చిందని ఆయన కొనియాడారు. సంతాపం తెలిపిన వారిలో ప్రజానాట్యమండలి కళాకారులు పులకండ నాగేశ్వరరావు, చాంద్ బాషా, నాగేశ్వరరావు గొన్నాబత్తుల మల్లేశ్వరరావు, తిరుమల కామేశ్వరరావు, నాగిడి నాగరాజు, తిరుమాని చంటి రాజు, ఉగాది, నాగిడి జయ సుందర రావు తదితరులు సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

## జలకళలో అవినీతి ఫిర్యాదుపై దర్యాప్తుకు జేసీ ఆదేశం

**విశాలాంధ్ర - లింగపాలెం :** మఠంగూడెంలో జలకళ పథకంలో అవినీతి జరిగిందని గ్రామానికి చెందిన జాస్తి లక్ష్మీనారాయణ జగనన్నకు చెబుదాంలో జాయింట్ కలెక్టర్ లావణ్యకు ఫిర్యాదు చేశారు. దీనిపై దర్యాప్తు చేయాలని ఆదేశించటం చర్చనీయాంశమైంది. జి.రామచంద్రరావు అనే రైతుకు జలకళలో బోరు, విద్యుత్, మోటారు సౌకర్యానికి రూ. 3.97 లక్షలు మంజూరు చేశారని, ఈ రైతు ఆర్ఎస్ నెంబర్ 26/2లో బోరు వేసుకుంటానని దరఖాస్తు చేసుకుని అక్కడ వేయలేదని ఫిర్యాదుదారుడు ఆరోపించాడు. ఈ గ్రామంలో జలకళలో వేసిన ఎనిమిది బోర్లకు సంబంధించి అవినీతి జరిగిందని పెద్ద మొత్తంలో నిధులు దుర్వినియోగం అయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నాడు. వీటిపై దర్యాప్తుకు జాయింట్ కలెక్టర్ ఆదేశాలిచ్చారు. దర్యాప్తులో వాస్తవాలు వెల్లడవుతాయని స్థానికులు భావిస్తున్నారు. దర్యాప్తును వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## కృష్ణాపురంలో 30 లీటర్ల సారా స్వాధీనం

**విశాలాంధ్ర-టి నరసాపురం :** చింతలపూడి స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలోని టి నరసాపురం పంచాయతీలోని కృష్ణాపురం గ్రామంలో శనివారం ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించి భుక్యా రాజా అక్రమంగా నిల్వ ఉంచిన 100 లీటర్ల బెల్లపు ధ్వంసం చేసి 20 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు చింతలపూడి ఎక్సైజ్ సిఐ సుంకర సాయి స్వరూప్ తెలిపారు. అదే గ్రామంలో మరోచోట లభించిన 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి 10 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## దళిత ఉద్యోగుల సంక్షేమం, అభివృద్దే మేడ్ లక్ష్యం

**విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళిత ఉద్యోగుల సంక్షేమం అభివృద్దే మేడ్ లక్ష్యం అని మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ అన్నారు. శనివారం స్థానిక హంగ్రీ బర్డ్స్ హెూటల్ లో మోడల్ అసోసియేట్ ఆఫ్ దళిత ఎంప్లాయిస్ జిల్లా సమావేశం కండెల్లి వెంకట్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు దేవపాల్ మాట్లాడుతూ దళిత ఉద్యోగులందరూ ఐక్యత కలిగి ఉండాలన్నారు. ఐక్యతతోనే సమాజంనుంచి ఎదురవుతున్న వివక్షతను ఎదుర్కోవడంతోపాటు సమస్యలు కూడా పరిష్కారం అవుతాయన్నారు. ఆర్ధికంగా స్థిరపడిన దళిత ఉద్యోగులు తోటి నిరుద్యోగులకు, ఉన్నత చదువులు చదివే వారికి తమ వంతు మానవతా దృక్పదంతో సహకరించాలని కోరారు. మేడ్ వ్యవస్థాపకులు శృంగారపాటి శ్యామ్ సుందర్ మాట్లాడుతూ దళిత ఉద్యోగులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని. వాటిని గత 5 సంవత్సరాలుగా పరిష్కరించి వారికి దిక్సూచిగా మేడ్ పనిచేస్తుందన్నారు. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ భావజాలంతో ఉద్యోగులందరూ పే బ్యాక్ టు సొసైటీ నినాదంతో ముందుకు రావాలని సూచించారు. అనంతరం నూతన జిల్లా కమిటీని నియమించారు. మేడ్ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులుగా కండెల్లి వెంకట్ ప్రధాన కార్యదర్శిగా ముప్పిడి లిల్లీ గ్రేస్ ను నియమించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం మేడ్ అధ్యక్షులుగా గెద్దం వినోద్, ప్రధాన కార్యదర్శిగా కొడవటి వెంకటేష్ లను నియమించారు. తణుకు మేడ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా సి.హెచ్. ప్రియాంక, ఏడిద వెంకట్రావు, భీమవరం మేడ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కడిమి అరుణ్ కుమార్, పి.రత్నాకర్, నరసాపురం మేడ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా నవరపు వెంకటేశ్వరారవు, గెద్దం షాలేమ్ రాజు, ఆచంట నుండి కాకినాడ లిల్లి, పాలకొల్లు కండెల్లి శ్రీనివాస్లను నియమించారు. ఈ కార్యక్రమంలో మేడ్ నాయకులు రాజ్యలక్ష్మీ, బి. రాజారావు, కె. రాజారత్నం, వి. శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ఒకరి అరెస్ట్

**విశాలాంధ్ర-జీలుగుమిల్లి :** అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న మొగ్గ రామారావును అరెస్టు చేసినట్టు జీలుగుమిల్లి సిఐ బి. వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం జీలుగుమిల్లి పోలీస్స్టేషన్లో మాట్లాడుతూ గత సంవత్సరం గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తుల్లో ఇద్దరు పట్టుబడగా మూడవ వ్యక్తి విశాఖపట్నంకి చెందిన మొగ్గ రామారావుని శుక్రవారం రాత్రి తాటి ఆకులగూడెం కనకదుర్గమ్మ గుడి వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి ఎస్ఐ వి.చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుల భద్రత ప్రభుత్వ బాధ్యత

**విశాలాంధ్ర - వేలేరుపాడు :** వివిధ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికుల భద్రత విషయంలో ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మడివి దుర్గారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో కన్నం నరసమ్మ అధ్యక్షతన శనివారం మిడ్ డే మీల్స్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిడ్ డే మీల్స్ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా పట్టించు కోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలతో ఎన్నో ఏళ్లుగా వెట్టి చాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వాలకు వారి కనీస అవసరాలు తీర్చాల్సిన బాధ్యత లేదాని ప్రశ్నించారు. వైయస్సార్ కాంగ్రెస్ అధికారం చేపట్టినప్పటి నుండి వారికి వేతనాలు పెంచిన దాఖలాలు లేవన్నారు. సరైన వసతులు కల్పించకుండా మెనూలు పెంచి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వేతనం పెంచడం, హెల్త్ ఇన్సూరెన్స్, డ్రెస్ కోడ్ తదితర వారి న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలన్నారు. ఈనెల 15 వ తేదిన జరిగే చలో విజయవాడ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మిడ్ డే మిల్స్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కే. రంగమ్మ, కె నరసమ్మ, అంగన్వాడీ సంఘం జిల్లా కార్యదర్శి సువ్వేటి లత, సీతారామమ్మ, వెంకమ్మ, దేవి, శాంతి, పార్వతి, నయేమి తదితరులు పాల్గొన్నారు.

## దీపంలో మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం

**విశాలాంధ్ర -భీమవరం:** భీమవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారంటీ పథకాల లబ్ధిదారుల నమోదు కార్యక్రమాన్ని భీమవరంలో శనివారం పట్టణం 24వ వార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ 2024 ఎన్నికలలో తెదేపా జనసేన సంయుక్త పార్టీలు అధికారంలోకి వచ్చిన వెంటనే భవిష్యత్తు గ్యారెంటీలోని వాగ్దానాలను అమలు చేయడంతోపాటు రాష్ట్ర అభివృద్ధికి పురోగతికి సమన్వయంతో పరస్పర సహకారంతో సమిష్టి కృషితో అన్ని సంక్షేమ పథకాలను అమలుచేస్తూ దీపం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామన్నారు. కార్యక్రమంలో మెంటే గోపి, ఎద్దు యేసుపాదం, ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, మాదాసు కనకదుర్గ, పాపోలు ఏడుకొండలు, నేదునూరి గంగాధర్, దొంగ వెంకటేశ్వరరావు, బండి రాజేష్, మండవల్లి ఈశ్వర్, యూనిట్, బూత్ ఇన్చార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థకు ఆద్యులు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్

**విశాలాంధ్ర-భీమడోలు:** విద్యా వ్యవస్థకు ఆద్యుడు మౌలానా అబుల్ కలామ్ అజాద్ సేవలు చిరస్మరణీయని భీమడోలు జడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ అన్నారు. భీమడోలు శాఖా గ్రంధాలయం శనివారం భారత రత్న, తొలి విద్యా శాఖా మంత్రి మౌలానా అబుల్ కలామ్ అజాద్ 136వ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవాన్ని కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల వాల్ పోస్టర్స్, కరపత్రాలను ఆమె ఆవిష్కరణ చేశారు. తొలుత అజాద్ చిత్ర పటానికి పలువులు మాలలు వేసి నివాళ్లు అర్పించారు. విద్యా వ్యాప్తికి అయన చేసిన సేవలను నేటి తరం స్ఫూర్తిని పొందాలన్నారు. ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరిగే జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ప్రతి పాఠశాల విద్యార్థులు పోటీలలో పాల్గొని విజయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైతన్య యువజన సంఘం జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ పాము మాన్ సింగ్,అభివృద్ధి కమిటీ ప్రెసిడెంట్ తుమ్మల ఉమామహేశ్వరరావు, లైబ్రరీ గౌరవ అధ్యక్షులు రామకుర్తి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు మద్దాల అప్పారావు, లైబ్రరియన్ కె. శ్రీనివాస్,సిబ్బంది,పెద్దలు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి కృషిచేసిన అబుల్ కలాం అజాద్

**విశాలాంధ్ర - కొయ్యలగూడెం :** విద్యాభివృద్ధికి మౌలానా అబుల్ కలాం అజాద్ ఎనలేని కృషి చేశారని గ్రంథ పాలకురాలు యు రాముడు అన్నారు. స్థానిక శాఖ గ్రంధాలయంలో గ్రంథ పాలకురాలు యు. రాముడు ఆధ్వర్యంలో భారతరత్న అవార్డు గ్రహీత మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతొ ఆమె మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా విద్య అభివృద్ధికి ఎంతో గొప్ప కృషి చేసినవ్యక్తి అన్నారు. భారతదేశ స్వాతంత్ర పోరాటంలో ఆయన పాల్గొన్నారని , ఆయనకు భారతరత్న అవార్డు కూడా ప్రకటించడం జరిగిందని ఆమె విద్యార్థులకు సూచించారు. ముందుగా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

## అబుల్ కలాం అజాద్ జయంతి వేడుకలు

**విశాలాంధ్ర-ఏలూరు:** స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలాం జయంతిని పురస్కరించుకొని ఏలూరు జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి యం. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మౌలానా అబుల్ కలాం ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఆయన జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని డిఆర్వో యం. వెంకటేశ్వర్లు సూచించారు. మౌలానా అబుల్ కలాం అజాద్ విద్యారంగంలో ఎన్నో విప్లవాత్మకమైనటువంటి మార్పులు తీసుకువచ్చారన్నారు. మైనారిటీ విద్యా, వెనుకబడిన వార్గాల వారీ విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చారన్నారు. వారు విద్యారంగంలో తీసుకువచ్చిన మార్పులు భవిష్యత్ తరాలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. అటువంటి మౌలానా అబుల్ కలాం ను స్ఫూర్తిగా తీసుకొని ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి ఎస్.ఎస్. కృపావరం, కలెక్టరేట్ ఏవో ఎన్. రమాదేవి, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరింటెండెంట్లు చల్లన్న దొర, యండి షా, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్ నియంత పాలన

**విశాలాంధ్ర-ఆకివీడు :** ముఖ్యమంత్రి జగన్ పాలన నియంత పాలన కొనసాగిస్తున్నారని,రాష్ట్ర భవిష్యత్తు మార్చే సత్తా ఉన్న నాయకుడు చంద్రబాబు మాత్రమే అని ఉండి శాసనసభ్యులు మంతెన రామరాజు అన్నారు. శనివారం ఆకివీడు మండలం చెరుకుమిల్లి గ్రామంలో బాబుతో నేను, ఇంటింటికి రాంబాబు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు ఇంటింటికి తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలోని సమస్యలను ఎలుగెత్తి చూపుతూ వైసిపి ప్రభుత్వాన్ని ఎండగట్టాలన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ బొర్రా సుజాత ఇంటి వద్ద ఎమ్మెల్యే ముందస్తు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలిదిండి నగేష్ రాజు, గంధం ఉమా, నౌకట్ల రామారావు, బొచ్చు సరళ కుమారి, కిమిడి అరుణకుమారి, శ్యామల ,బొర్రా రాంబాబు, నరేష్, దోబ సురేష్ తోపాటు టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**విశాలాంధ్ర-నూజివీడు :** ముఖ్యమంత్రి జగన్ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషద్ కార్యాలయంలో శనివారం విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో డివిజనల్ స్థాయి సమీక్షా సామావేశం డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ నిర్వహించి పలు సూచనలు చేసారు. సందర్భంగా డీపీఓ శ్రీనివాస మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ఈ నెల 17న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడానికి జిల్లాకు రానున్న సందర్భంగా పారిశుధ్య నిర్వహణపై పంచాయతీ కార్యదరులు, విస్తరణ అధికారులతో ముందస్తు సమీక్షా సమావేశం నిర్వహించారు. హెలిప్యాడ్, ఎం.ఐ.జి లేబిట్, వాహనాలు పార్కింగ్ ప్రాంతాలలో ముఖ్యంగా హెలిప్యాడ్ నుంచి బహిరంగ సభ ప్రాంగణం రోడ్డు మార్గంలో ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలు జరగాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడానికి 450 మంది కార్మికుల సేవలను, 200 మంది పంచాయతీ కార్మికులను వినియోగించనున్నామని విస్తరణ అధికారుల ఆధ్వర్యంలో జరుగు పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలను డివిజనల్ పంచాయతీ అధికారులు పర్యవేక్షణ చేయనున్నారని, విధి నిర్వహణలో సిబ్బంది అలసత్వం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని సమావేశంలో డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ హెచ్చరించారు. కార్యక్రమంలో కమీషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్, డివిజనల్ పంచాయతీ అధికారి సుందరి తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ అసిస్టెంట్ కుటుంబానికి వైసీపీ వితరణ

**విశాలాంధ్ర -భీమవరం టౌన్ :** భీమవరం మండలం ఎల్ వి ఎన్ పురం గ్రామంలో వెల్ఫేర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న జక్కం కుమార్ సాయి సుహాస్ ఇటీవల మరణించడంతో ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి వైసిపి నాయకులు ముందుకు వచ్చారు. రూ.1లక్ష 50 వేలు సేకరించి స్థానిక క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చేతుల మీదుగా ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు తమ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉందని అన్నారు. భవిష్యత్తులో కూడా సుహాస్ కుటుంబానికి తమ సహకారం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు పేరిచర్ల విజయ నరసింహారాజు, ఎంపీడీవో వెంకటలక్ష్మి, దిరుసుమర్రు గ్రామ సర్పంచ్ కోళ్ల బాలకృష్ణ, గొల్లవాని తిప్ప సర్పంచ్ చిల్లే వెంకటేష్, మాజీ సర్పంచ్ గొట్టుముక్కల సత్యనారాయణ రాజు (ధర్మరాజు) తిరుమాని ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## జిన్నూరు శాఖా గ్రంథాలయంలో14 నుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**విశాలాంధ్ర-పోడూరు :** మండలంలోని జిన్నూరులో శ్రీ సీతారామరాజు విజ్ఞాన ప్రభా శాఖా గ్రంథాలయంలో ఈనెల 14 నుండి 20 వరకు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరుపనున్నట్లు గ్రంథాలయ పాలకురాలు బత్తుల జోగారత్నం, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దండు కృష్ణంరాజు తెలిపారు. ఈనెల 14న గ్రామ సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి జాతీయ పతాకావిష్కరణ చేస్తారని,కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు డిటిడిసి బాబు గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభిస్తారన్నారు. ఈ సందర్భంగా వారం రోజుల పాటు సీనియర్, జూనియర్ విద్యార్థులకు, మహిళలకు వివిధ విజ్ఞాన వినోద పోటీలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సహాయ కార్యదర్శి తాళాబత్తుల వెంకటేశ్వరరావు తెలిపారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈనెల 20న జ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

## అక్రమ మద్యం పట్టివేత

**విశాలాంధ్ర -నూజివీడు:** ఏలూరు జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి ఆదేశాలపై ఏలూరు జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ ఎన్. సూరి చంద్రరావు ఆధ్వర్యంలో ఎస్. ఇ.బి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ కృష్ణ ధన రాజుకు అందిన సమాచారం మేరకు నూజివీడు ఎస్.ఇ.బి ఇన్స్పెక్టర్ గోపాల్ కృష్ణ, ఎస్ఐ అల్లురయ్య, హెడ్ కానిస్టేబుల్ కేవివి సత్యనారాయణ, ఎక్సైజ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సింగ్‌లతో కలిసి చాట్రాయి మండలం కృష్ణారావు పాలెం చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా పామర్తి గోపాలకృష్ణ వద్ద సుమారు 100 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని విచారించగా అతను ఇచ్చిన సమాచారం మేరకు తెలంగాణ రాష్ట్రం యానాంకు చెందిన 97 ఫుల్ బాటిళ్లను, 706 క్వార్టర్ బాటిల్ మొత్తం 803 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని నూజివీడు ఎస్.ఇ.బి పోలీస్ స్టేషన్లో కేసును నమోదు చేసినట్లుగా ఏలూరు జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ తెలియజేశారు.

## ఆదిత్యలో రసవత్తరంగా కబడ్డీ పోటీలు

**విశాలాంధ్ర - గండేపల్లి :** గండేపల్లి మండలం సూరంపాలెం: ఆదిత్య విద్య ప్రాంగణంలో నిన్నటి నుంచి జరుగుతున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ(పురుషులు) టోర్న మెంట్ 2023 పోటీలు హెూరా హెూరీగా ఆద్యంతం రసవత్తరంగా సాగుతున్నాయి. నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ పోటీలలో మూడవ రోజు వివిధ టీమ్ల మధ్య జరిగిన పోటీలు ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి. నిన్న రాత్రి 10-00 గంటల వరకు జరిగిన పోటీలు శనివారం ఉదయం 7-00 గంటల నుండి ప్రారంభమయ్యాయి. ఈ రోజు టీమ్ల పరిచయ కార్యక్రమంలో కాకినాడ అడిషనల్ ఎస్పి, బి సత్యనారాయణ, ఆదిత్య క్యాంపస్ డైరెక్టర్ డా ఎం శ్రీనివాస రెడ్డి, బెంగుళూరుకు చెందిన ఐఐఎస్సి ప్రొఫెసర్ డా ఎస్సి శివప్రకాష్, పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ డాక్టర్ డోలా సంజయ్, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ వివిధ విభాగాల డీన్లు ఆదిత్య ఫీజికల్ విభాగాధిపతి జివి ప్రతాప్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## భూమి, భుక్తి కోసం 8 వేల మంది అశువులు

**విశాలాంధ్ర - జగ్గంపేట :** భూమి, భుక్తి పీడిత ప్రజల విముక్తి కోసం 8 వేల మంది బూటకపు ఎన్ కౌంటర్లలో అశువులు బాసారని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు అన్నారు. జగ్గంపేట పంచాయతీ రాజ్ అతిథి గృహం వద్ద రంగవల్లి అక్క వర్ధంతి వేడుకలు శనివారం రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత జగ్గంపేట పట్టణంలో రైతు కూలీ సంఘం కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ నవంబర్ మాసంలో అనేకమంది అశువులు బాసారని, వారందరికీ నివాళులు అర్పిస్తూ ఈ నెల అంతా వర్ధంతి సభలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుకూలీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండా దుర్గారావు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, జిల్లా కార్యదర్శి బి. రమేష్, కె. సతీష్ తదితర రైతు కూలీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ధన్వంతరీ జయంతి

**విశాలాంధ్ర - మండపేట :** ధన్వంతరీ జయంతి వేడుక ది పీఎంపీ అసోసియేషన్ మండపేట మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగింది. అసోసియేషన్ టౌన్ అధ్యక్షుడు కోన సత్యనారాయణ అధ్యక్షతన స్థానిక ఉషా క్లినిక్ వద్ద ధన్వంతరి జయంతి సందర్భంగా ధన్వంతరి చిత్రపటం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ సకల జీవుల ఆరోగ్యాన్ని కాపాడటం కోసం శ్రీ మహావిష్ణువే ధన్వంతరి అవతారమెత్తి పశుపక్ష్యాదులకు, ప్రజలకు వైద్యం అందించేవారన్నారు. ధన్వంతరి అనే పేరును పురాణాల ప్రకారం నాలుగు విధాలుగా పిలుస్తారన్నారు. భాగవతంలో క్షీర సాగర మథన సమయంలో అమృత కలశాన్ని చేత పట్టుకుని అవతరించిన శ్రీమహావిష్ణువే ధన్వంతరీ అన్నారు. వైద్య వృత్తిని నమ్ముకుని జీవించే వారంతా ధన్వంతరీని ఆరాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మారిశెట్టి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు బల్లా వెంకటరమణ, కోశాధికారి వానపల్లి కనకరాజు, సభ్యులు మానేపల్లి శ్రీనివాస్, పిల్లా సతీష్, నరేష్, మణికంఠ, చిన్నారావు, వీరబాబు, సురేష్, ఏడుకొండలు, అవినాష్, సురేష్, కోశాధికారి, చంద్రశేఖర్, నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ

**విశాలాంధ్ర - తాళ్ళపూడి :** తాళ్ళపూడి మండలం లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమానికి టీడీపీ నాయకులు మండలంలోని పెద్దేవం గ్రామం లో శ్రీకారం చుట్టారు. పెద్దేవం టీడీపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కోడి శంకరం ఆధ్వర్యంలో టీడీపీ సీనియర్ నాయకులు బోడపాటి కాశి, కొవ్వూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు తిగిరిపల్లి గోపి, జమ్ముల నరేంద్ర, బూత్ ఇన్చార్జి శ్రీను, బూత్ ఇన్చార్జి ముప్పిడి రాజేశ్, ముప్పిడి వెంకటరత్నం, పసల పూడి రాజేంద్ర, మణికంఠ, బుల్లి రాజు ,తదితరులు పాల్గొన్నారు. ఓటర్లిస్ట్ పరిశీలన తో పాటు, ప్రతి ఇంటికి బాబు అధికారం లోకి రావాలన్న ఆకాంక్షను తెలుపుతూ ప్రచార కార్యక్రమాన్ని సాగించారు.

## కిటకిటలాడిన వెంకన్న ఆలయం

**విశాలాంధ్ర-పెరవలి:** మండలంలోని అన్నవరప్పాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీఅలిమేలు మంగా పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి వారి ఆలయానికి శనివారం భక్తులు భారీ ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. దేవాదాయ శాఖ ఉప కమిషనర్ ఎం. విజయరాజు ఆలయానికి వచ్చి స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయంలో ఇటీవల జరిగిన అభివృద్ధి పనులు చూసి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కానూరు గ్రామానికి చెందిన అనపర్తి హేమంత్ శ్రీ సూర్య నితీష దంపతుల ఆర్థిక సహాయంతో సుమారు 3,500 మందికి అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. కొద్దిమంది భక్తులు బియ్యం చిల్లర నాణాలతో తులాభారాలు జరుపుకొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి మీసాల రాధాకృష్ణ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.

## డిసెంబరు10న కార్తీక వనసమారాధన

**విశాలాంధ్ర - అనపర్తి :** కార్తీక మాసం పురస్కరించుకొని డిసెంబర్ 10 న రెడ్డి కార్తీక వన సమారాధన ఏర్పాటు చేయనున్నట్లు కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రి త్రినాథ్ రెడ్డి తెలిపారు. శనివారం అనపర్తిలో కార్తీక సమారాధన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోస్తాంధ్ర రెడ్డి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కర్రి త్రినాథ్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ స్థానిక జిబిఆర్ విద్యాసంస్థల సమీపంలోని దుప్పలపూడి విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రాంతంలోని నేషనల్ వెంకటరెడ్డి మామిడి తోటలో కార్తీక వన సమారాధన నిర్వహించనున్నట్టు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు అనేక సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలతో పాటు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించినట్లు త్రినాథ్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు పడాల సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్తి వీర్రెడ్డి, కోస్తాంధ్ర యూత్ విభాగ అధ్యక్షులు తాడి చంద్రశేఖర్ రెడ్డి, రెడ్డి సంఘం ప్రతినిధులు వెలగల విజయ ఆదిత్య రెడ్డి, ఎన్ వి రాఘవరెడ్డి (రావులపాలెం), గొలుగూరి సత్యనారాయణ రెడ్డి (రాజమహేంద్రవరం), ఎస్వి కృష్ణారెడ్డి (కాకినాడ), సుబ్బారెడ్డి (పసలపూడి) తదితరులు ఉన్నారు.

## జగన్‌ను మళ్లీ సీఎం చేయాలి

**విశాలాంధ్ర-దేవరపల్లి:** రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి అఖండ విజయం చేకూర్చి తిరిగి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావటానికి ప్రతి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు పేర్కొన్నారు. దేవరపల్లిలో ఎంపీపీ దుర్గారావు స్వగృహం వద్ద వైసీపీ శ్రేణుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్స రాల నుండి రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు వేగవంతంగా తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలకు అందుతున్న పథకాలు ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ సమావేశంలో దేవరపల్లి మండల వైసీపీ అధ్యక్షుడు కూచిపూడి సతీష్ దేవరపల్లి వైస్ ఎంపీపీ సాదే సుబ్బారావు వైసీపీ నేతలు దుగ్గిన గంగాధరరావు కుసులూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభం కూలి వృద్ధురాలికి గాయాలు

**విశాలాంధ్ర - యు కొత్తపల్లి :** నాగులపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ స్తంభం శనివారం వృద్ధురాలి కాలుపైపడడంతో తీవ్ర గాయంమైంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం నాగులపల్లి గ్రామంలో విద్యుత్ స్తంభం పడిపోయేలా ఉందని విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోకపోవడంతో విద్యుత్ స్తంభం వృద్ధురాలైన చింతపల్లి సూర్య చక్రం (65)పై పడడంతో ఆమె తీవ్ర గాయాల పాలైంది. ఆమెను వైద్యం కోసం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. నిర్లక్ష్యం వహించిన విద్యుత్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ వడిశెట్టి గౌరీ రాజేశ్వరి, నారాయణరెడ్డి, జిల్లాస్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.

## అగ్ని బాధితులకు రెడ్‌క్రాస్ ఆపన్నహస్తం

**విశాలాంధ్ర - అయినవిల్లి :** కొండుకుదురులో అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయిన కుటుంబానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో ఆపన్న హస్తం అందించింది. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కోరుకొండ సత్యనారా యణ(ఢిల్లీ నారాయణ) సూచనలు, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశాల మేరకు శనివారం ఆ గ్రామ సర్పంచ్ మేడిద దుర్గాప్రసాద్ చేతుల మీదుగా వంట సామాగ్రి, టార్పాలిన్, హైజానిక్ కిట్స్, బియ్యం, కూరగాయలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు ఒరిగిట బాలరాజు, రత్న ప్రసాద్, విఆర్ఓ డి.భవాని తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత జగన్‌కే

**విశాలాంధ్ర - కిర్లంపూడి :** రాష్ట్రంలో అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దక్కుతుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎస్వీఎస్ అప్పలరాజు అన్నారు. కిర్లంపూడి మండలం భూపాలపట్నం గ్రామంలో బాబు షూరిటీ, భవిష్యత్తుకు గ్యారంటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమం రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో క్లస్టర్ ఇంచార్జ్, జగ్గంపేట నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు, భూపాలపట్నం సర్పంచ్ వీరం రెడ్డి కాశి బాబు ఆధ్వర్యంలో మహిళా శక్తి కమిటీ, ఎస్వీఎస్ అప్పలరాజు, కంచుమర్తి రాఘవ హాజరై గ్రామంలో మహిళలతో కలసి ఇంటింటికీ తిరిగి మహాశక్తి పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎస్వీఎస్ అప్పలరాజు మాట్లాడుతూ ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా జగన్ నెరవేర్చక పోగా మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి యువతకు ఉద్యోగాలు ఇస్తానని చెప్పి మాట మార్చాడని, ఏ ప్రభుత్వం వచ్చినా మద్యనిషేధం చేయకుండా 25 సంవత్సరాలు మద్యం పాలసీ తాకట్టుపెట్టి 25 వేల కోట్లు అప్పు చేసిన ఘనత ఈ జగన్ రెడ్డికే చెందుతుందన్నారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు ఆగాలన్న మహిళలు ఆర్థికంగా,సామాజికంగా పురోభివృద్ధి సాధించాలన్న తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోడే బాల, సూరిశెట్టి వెంకట శివ, గుడాల చిట్టిబాబు, బీసెట్టి సూరిబాబు, త్రిమూర్తులు, బుర్రి శ్రీను,గ్రామ టిడిపి అధ్యక్షులు గొంతిన బాబ్జి, మహిళా శక్తి కమిటీ సభ్యులు, మహిళా కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆజాద్ జయంతి

**విశాలాంధ్ర - కాకినాడ రూరల్ :** భారతరత్న, స్వాతంత్ర సమరయోధుడు, మాజీ కేంద్ర విద్యా శాఖ మంత్రి, విద్యావేత్త, మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136వ జయంతి సందర్భంగా మైనార్టీ సంక్షేమ దినోత్సవం విద్యా దినోత్సవం జయంతి ఉత్సవాలను ఘనంగా కాకినాడ రూరల్ వైసిపి పార్టీ కార్యాలయంలో కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కురసాల కన్నబాబు మాట్లాడుతూ భారతదేశ విభజనను పూర్తిగా వ్యతిరేకించిన మహెూన్నత దేశభక్తుడు, భారత తొలి విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఖరగ్పూర్ ఐఐటి, యుజిసి గ్రాంట్ కమిషన్ నెలకొల్పి విద్య అభివృద్ధి చెందడానికి ఎంతో కృషి చేయడం జరిగిందని అలాగే అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మైనారిటీ సంక్షేమ దినం, జాతీయ విద్యా దినోత్సవంగా ప్రకటించబడిందన్నారు. ఆజాద్ పార్సి, హిందీ, ఇంగ్లీష్, గణితం, లలో గొప్ప మేధావి అని కొనియాడారు. మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మైనారిటీలకు పెద్ద పీట వేస్తూ విద్య నిమిత్తం అన్ని వర్గాల వారికి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అందులో భాగంగా అమ్మ ఒడి, విద్యా దీవెన ,విద్యా కానుక, వసతి దీవెన, విదేశీ విద్య, ఫీజు రియంబర్స్మెంట్, ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను చేస్తున్నారని వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నూరుకుర్తి రామకృష్ణ, రెహమాన్ ఖాన్, కరీం బాషా, నేమాం సర్పంచ్ రామదేవ్ సూర్యప్రకాశరావు, వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## జగన్ పాలనలో పెరిగిన నిత్యావసర ధరలు

**విశాలాంధ్ర - యు కొత్తపల్లి :** జగన్ పాలనలోనిత్యవసర వస్తువులు ఆకాశానంటేయని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ అన్నారు శనివారం వర్మ అధ్యక్షతన నేడు భవిష్యత్తుకు గ్యారంటీ, మన ఇంటికి మన వర్మ ఆశీర్వదిద్దాం కార్యక్రమంలో భాగంగా ఉప్పాడ గ్రామంలో నాయకర్ కాలనీ, కొత్తపట్నం గ్రామాలలో ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ జగన్ పాలనలో నిత్యావసర, విద్యుత్ ఛార్జీలు భాదుడు, పెరిగిన వంట గ్యాస్, అన్ని రంగాలు, వర్గాలు వారిని ఇబ్బందులకు ఎలా గురి చేశారో అవన్నీ వివరించారు. అదే విధంగా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మత్స్యకారులందరికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అన్నీ విధాలుగా ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. మత్స్యకారులుకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బోట్లు, వలలు, ఆయిల్ ఇంజిన్ మరియు సబ్సిడీ పై ఆయిల్ కార్డులు, మత్స్యకారులుకు ఉపయోగపడేలా మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్స్ నిర్మాణం, వేట సమయంలో ప్రమాద సాత్తు మరణించిన వారికి చంద్రన్న భీమా కింద 5 లక్షలు ప్రోత్సహం అందించే వారమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.